మన ప్రజాప్రతినిధి
TELTEL12233
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : జ.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 21 బుధవారం, నవంబర్ 13 2024, పేజీలు - 4 వెల : 2/-
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## నేడు జార్ఖండ్ తొలిదశ

# పోలింగ్

**- పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్**
**- వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక**

**న్యూఢిల్లీ,నవంబర్12:** రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. నేటినుంచే అంటే బుధవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3





అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా,

మిగతా 2లో...

## కేసులను తప్పుదోవ

# పట్టించే యత్నం

**- ఢిల్లీలో ఫిర్యాదులతో కెటిఆర్ హైడ్రామా**
**- కాంగ్రెస్ అధిష్టానంతో భేటీ కానున్న రేవంత్**



**న్యూఢిల్లీ,నవంబర్12:** మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు కెటిఆర్ ఢిల్లీ మెట్లెక్కారు. బిజెపిపై నమ్మకం లేదంటూనే, అదే ప్రభుత్వానికి జఫిర్యాదులు మోసుకెళ్లారు. తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ పదకొండు నెలల రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని ఆయన వలపోస్తున్నారు. ఈక్రమంలో ఢీల్లీకి వెళ్ల అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు. గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది.

మిగతా 2లో...





## పోలీసుల అదుపులో 52 మంది

- అధికారులను తరిమికొట్టిన రైతులు
- విచారిస్తున్న పోలీసులు

వివరాలు 2లో

## అమృత్ టెండర్ల అవినీతిపై


# ఆధారాలున్నాయ్....

- అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు
- కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి జరుగుతుందో ప్రధాని ఏం చేస్తున్నట్లు
- త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్
- రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి
- రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా :



**న్యూఢిల్లీ, నవంబర్ 12 :** తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు

మిగతా 2లో...



## కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

**న్యూఢిల్లీ, నవంబర్ 12 :** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో నమోదవుతోంది. మంగళవారం ఉదయం కూడా గాలి నాణ్యత అధ్వానంగా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో గాలి నాణ్యత 355గా నమోదైంది.

మిగతా 2లో...

## మళ్లీ అధికారంలోకి

# వచ్చేది మనమే

- కేసులకు భయపడొద్దు
- వైసీపీ ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం



వివరాలు 2లో

## ప్రతిపక్షం లేకున్నా..

# మనం బాధ్యతగా ఉండాల్సిందే

- ప్రజాసమస్యలపై స్పష్టతతో మాట్లాడాలి
- సభా కార్యక్రమాలపై అవాహన పెంచుకోవాలి
- బడ్జెట్ కటాయింపులు, బిల్లులపైనా చర్చించాలి
- ఎమ్మెల్యేలకు శిక్షణ కార్యక్రమలో చంద్రబాబు సూచనలు



**అమరావతి,నవంబర్12:** సభలో ప్రతిపక్షం లేదు కదా మనకేముంది అని అనుకోవద్దని ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. వాళ్లకు బాధ్యత లేదు... కానీ మనకు ఉందని గుర్తించాలని అన్నారు. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం. ప్రజలకు ఏం అవసరమో... ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక. అసెంబ్లీకి మేము పంపిన ప్రతినిధి మా కోసం ఏం మాట్లాడుతున్నారని ప్రజలు ఎప్పుడూ గమనిస్తారని గుర్తుంచుకోవాలసి సిఎం చంద్రబాబు తెలిపారు.ఏపీ అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడుతూ.. రానురాను ఎమ్మెల్యేలకు స్జబెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందని.. ఇది మంచిది కాదని... నిరంతరం నేర్చుకోవాలి... తెలుసుకోవాలని సూచించారు. 'ఇప్పుడు ఎవరు ఏ స్జబెక్టు మాట్లాడుతున్నారో నేను కూడా నోట్ చేసుకుంటున్నా. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఏ

మిగతా 2లో...

## రైతుల ఇష్ట ప్రకారమే

# భూసేకరణ జరగాలి

**గ్రామాలల్లో పోలీసులను మోహరించడం దారుణం : ఈటల రాజేందర్**



**హైదరాబాద్, నవంబర్ 12 :** భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను

మిగతా 2లో...

## కులగణనలో

# 75 ప్రశ్నలు అవసరమా

- ఇంత సంక్లిష్టంగా ప్రశ్నలు దేనికి
- యాప్ రూపొందిస్తే..సులువయ్యేది కదా
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ




**హైదరాబాద్,నవంబర్12:** తెలంగాణలో కులగణన వివాదం కాకుండా సులభతరం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. కానీ దీనికి 75 ప్రశ్నలు అవసరమా? అని ప్రశ్నించారు. యాప్ రూపొందిస్తే ఎవరి ఫామ్ వాళ్లే పూర్తి చేస్తారన్నారు. వ్యక్తిగత ఆస్తులు, అప్పులు, బ్యాంకు లావాదేవీలు ప్రభుత్వానికి ఎందుకన్నారు. అయితే గణన ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడినవారిని ప్రోత్సహించవచ్చుని.. సూచించారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అధికారులపై గ్రామస్థులు ఆవేదనతో దాడి చేశారని.. తమ భూములు పోతాయనే ఆవేదనతోనే వారు అధికారులను అడ్డుకున్నారన్నారు. ఇకపోతే రాజకీయాల్లో దుష్ట సంస్కృతిని ప్రధాని మోదీ తీసుకొచ్చారని నారాయణ విమ ర్శించారు. జమిలి ఎన్నికలపై ఉన్న దృష్టి దేశ సమస్యలపై లేదని అన్నారు. ధరలు, నిరుద్యోగంపై ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు.

మిగతా 2లో...

## తెలంగాణకు వస్తే గొర్రెల వ్యాపారం

- ఎలా జరుగుతుందో చూడొచ్చు
- 10 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి తీసుకోలేదా..?
- మల్లిఖార్జున ఖర్గేకు కేటీఆర్ చురకలు

వివరాలు 2లో

# సంపాదకీయం

## బజారుభాషపై తిరగబడాల్సిందే !

రాజకీయ నాయకులు ఉచ్ఛనీచాలు మరచి మాట్లాడుతున్నారు. దిగజారుడు భాషను ప్రయోగించి, రాజకీయాలను పూర్తిగా కలుషితం చేస్తున్నారు. ఎప్పుడు ఎలా మాట్లాడాలన్న హుందాతనం లేకుండా పోయింది. బహిరంగ సభల్లోనూ బజారు భాష వాడుతున్నారు. వాడూ,వీడూ..లుచ్ఛా లఫంగా లాంటి పదాలు ఉపయోగిస్తున్నారు. వారే కాకుండా వారి అనుచరగణం కూడా సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా వ్యవహరిస్తునన్నారు. హద్దూపద్దూ లేకుండా పోతోంది. ఈ క్రమంలో ప్రజలు ఇలాంటి వారిపై తిరగబడాలి. అలా మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరైనా సరే నిలదీయం నేర్చుకోవాలి. పరస్పర విమర్శలతో ప్రజలను, సమస్యలను పక్కదారి పట్టించే కొత్త ఎత్తుగడ నేర్చుకున్నారు. తమ అవినీతి బయటపడకుండా చూసుకుంటున్నారు. గత పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు జోరుగా సాగాయి. ప్రజాధనం లూటీ అయ్యింది. విచారణు సాగుతున్నాయి. ఇందులో ఏ ఒక్కదానికీ సమాధానం లేదు. కానీ కెటిఆర్ లాంటి వారు బజారుభాషతో విమర్శలు గుప్పిస్తున్నారు. అవినీతి అంటూ రంకెలు వేస్తున్నారు. తానేమీ తక్కువ కాదన్నట్లుగా సిఎం రేవంత్ కూడా అలాంటి భాషనే వాడుతున్నారు. ఇలా ఎవరు వాడినా తప్పే. ఎపిలో జగన్ కూడా అలాగే అలవాటు చేసుకున్నారు. ఐదేళ్లపాటు కెసిఆర్ బాటలో రాష్ట్రాన్ని లూటీ చేశారు. అభివృద్ధిని పక్కన పెట్టి ప్రజల సొమ్ముతో సోకులు చేసుకున్నారు. ఇకపోతే ఈ రెండు పార్టీలకు చెందిన సోషల్ మీడియా ఉన్మాదులు మరింతగా రెచ్చిపోతున్నా. నాగరిక సమాజం ఆమోదించని విధంగా భాషతో విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే తల్లీచెల్లికి తేడా లేకుండా విమర్శలకు దిగుతున్నారు. అంతెందుకు జగన్ సొంత చెల్లెలు షర్మిలను లక్ష్యంగాచేసుకుని వైసిపి సోషల్ మీడియా దుర్మార్గులు చేస్తున్న కామెంట్లు చూస్తే..అలాంటి వారిని బహిరంగంగా ఉరితీయడమే సరైనదన్న భావన వస్తోంది. ప్రముఖల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడానికి కూడా వెనకాడడం లేదు. జగన్ అధికారం లో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఇదేతీరు కొనసాగుతోంది. ఉచ్ఛనీచాలు మరచి మహిళలను దారుణంగా కించపరుస్తున్న తీరుతో ఇప్పుడు ఎపిలో పోలీసులు కేసులు పెట్టి దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు. జగన్ హయాంలో కావచ్చు, కెసిఆర్ హయాంలో కావచ్చు...అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఎపిలోకూటమి, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది. దీతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. ఐదేళ్ల తన పాలనలో చేసిన దుర్మార్గాలను మరచిపోయి జగన్ ఇప్పుడు నీతి వ్యాఖ్యలు వల్లెవేస్తున్నారు. తెలంగాణలో కూడా సోషల్ మీడియాలో అసంబద్ద ప్రచరాలపై ప్రభుత్వం కఠినంగానే ఉంటోంది. నిజానికి పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా బజారుభాష మాట్లాడితే ముందుగా ప్రజలు నిలదీయాలి. కేసులు పెట్టాలి. అలా మాట్లాడిన వారిని బొక్కలో తోసేదాకా పోరాడాలి. ప్రభుత్వంలో ఉన్నవారు సైతం హుందాగా సంయమనంతో ఉండాలి. భాషను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇకపోతే సోషల్ మీడియా వ్యవహారం ఇప్పుడు ఎపిని కుదిపేస్తోంది. ఇంతకాలం ఓపిక పట్టిన కూటమి ప్రభుత్వం మేల్కొంది, మెల్లాగా దగుల్బాజీ పనులు చేస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతోంది. వైసీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవ్ రెడ్డి మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమంలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని,సజ్జల భార్గవ్ రెడ్డి ఆదేశాలతో ఆ పోస్టులు పెట్టానని విచారణలో ఖాజాబాబా వెల్లడించారు. ఇకపోతే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంతగడ్డ పులివెందులలో పోలీసులు వైసీపీ సోషల్ మీడియా సైకోల తీగలాగుతున్నారు. పోలీసులు వరుసగా వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్లపై ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసులు నమోదు చేశారు. నిందితులు ఇద్దరి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం మోపేందుకు ఏపీ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం సైబర్ నిపుణులతో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఫేక్ ఐడీలతో పోస్టులు పెట్టినా గుర్తించి పట్టుకునే విధంగా సాంకేతికతను వియోగిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరు లను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కడప రెండో అదనపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు.

(మొదటి పేజీ తరువాయి)

## నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక.కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సండూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది. షిగ్గాంలో 8 మంది, చన్నపట్నంలో 31 మంది, సండూర్‌లో 6 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. షిగ్గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కుమారుడు భరత్‌ను బీజేపీ పోటీకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ పై భరత్ పోటీ చేస్తున్నారు. సండూర్‌లో బంగారు హనుమంత్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయన కాంగ్రెస్‌కు చెందిన అన్నపూర్ణతో తలపడుతున్నారు. అదే సమయంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీఎస్ చన్నపట్నం నుంచి నిఖిల్ కుమారస్వామిని బరిలోకి దింపింది. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ యోగీశ్వర్‌తో తలపడనున్నారు. ఇకపోతే బుధవారమే నవంబర్ 13న మధ్యప్రదేశ్‌లోని బుధ్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేశారు. విదిశా మాజీ ఎంపీ రమాకాంత్ భార్గవను బుద్నీ నుంచి బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ ఉన్నారు. విజయ్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి రాంనివాస్ రావత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేష్ మల్హోత్రాతో తలపడుతున్నారు. నవంబర్ 13న అస్సాంలోని 5 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో వీటిలో ప్రచారం నిలిచిపోయింది. ఉప ఎన్నికలు జరగనున్న స్థానాలు ధోలై (రిజర్వ్‌డ్), సిడ్లీ (రిజర్వ్‌డ్), బెహలి, బొంగైగావ్ మరియు సంగురి. ఈ స్థానాలకు మొత్తం 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్ కుమారుడు తంజీల్‌ను సంగురి స్థానానికి కాంగ్రెస్ పోటీ చేసింది. ఆయన కంటే ముందు డిప్లో రంజన్ శర్మకు బీజేపీ టిక్కెట్టు ఇచ్చింది. రాజస్థాన్‌లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ నున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం నిలిచిపోయింది. ఝుంఝును, దౌసా, ఖిన్వ్‌సర్, డియోలి-ఉనియారా, సాలంబెర్, చౌరాసి మరియు రామ్‌గఢ్ ఎన్నికలు జరగనున్న స్థానాలు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 126 ప్రకారం, ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత, నిశ్శబ్ద సమయంలో, అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఇంటింటికీ వెళ్లి మాత్రమే, ఓటు వేయమని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలు అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్ కూటమికి పరీక్ష లాంటివే.

## కేసులను తప్పుదోవ పట్టించే యత్నం

మొత్తంగా ఇన్ని రోజులు తెలంగాణకే పరిమితమైన కుంభకోణాల రాజకీయం ఇప్పుడు ఢిల్లీ చేరింది. తెలంగాణకు చెందిన కీలకమైన ముగ్గురు వ్యక్తులు హస్తినలో మకాం వేసారు. ఎవరి పనుల మీద వారు ఢిల్లీ వెళ్లినా రాజకీయ కోణంలో కొంత ఆసక్తి కలుగుతోంది. రాజకీయం ఎప్పుడు ఎలాంటి మలుపు తీసుకుంటుందో చెప్పలేం. ఇప్పటికే రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫిర్యాదు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి హస్తిన వెళ్లారు. మరోవైపు గవర్నర్ ఢిల్లీ పర్యటన అనేక చర్చలకు దారి తీస్తోంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి హడావిడి చేస్తున్న సమయంలోనే సీఎం రేవంత్ రెడ్డి కూడా మగంళవారం ఢిల్లీ పర్యటన ఆసక్తిని రేపుతోంది. దీపావళి తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై పార్టీలో చాలా పెద్ద చర్చ జరుగుతోంది. మరోవైపు త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ అభ్యర్థులను కూడా ఖరారు చేయాల్సి ఉంది. వీటితోపాటు ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్షం బీఆర్‌ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఇప్పుడు ఏకంగా కేంద్రమంత్రులకే ఫిర్యాదులు కూడా చేసింది. ఇన్ని అంశాలు ప్రచారంలో ఉండగా ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లడం ఆసక్తిని కలిగిస్తోంది. కేవలం అధిష్టానం పెద్దలను కలవడానికే ఢిల్లీకి వస్తున్నారని అందరికీ తెలిసిందే. ఈ మధ్య మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్ ఆ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి ఏమైనా ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష ఎమ్మెల్యే కేటీఆర్ ఢిల్లీలో ఉండగానే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఢిల్లీ వెళ్లడం చర్చనీయాంశం అవుతోంది. ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేం దుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు దర్యాప్తు సంస్థలు విన్నవించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. ఈ విషయంపై ఇంకా గవర్నర్ ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. ఈ అంశంపై క్లారిటీ కోసం ఢిల్లీ వెళ్లారా లేకుంటే సాధారణంగా వెళ్లారా అనే చర్చ జరుగుతోంది. మొత్తంగా రేవంత్‌పై ఆరోపణలతో తమ తప్పులను కప్పిపుచ్చుకునే భారీ యత్నాల్లో కెటిఆర్ ఉన్నారు. ఆయన ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికే వెళ్లారని మంత్రులు పొన్నం, పొంగులేటిలు ఇప్పటికే ఆరోపించారు.

## కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

అశోక్ విహార్ వద్ద 367, ద్వారకా సెక్టార్ 8 వద్ద 390, డీటీయూ వద్ద 366, జహంగిరిపురిలో 417, లోధి రోడ్డులో 313, ముండ్కాలో 404, నజఫ్‌గఢ్‌లో 355, నరేలాలో 356, ఆనంద్ విహార్‌లో 403, ప్రతాప్‌గంజ్‌లో 371, పూసాలో 320, ఆర్‌కే పురంలో 365, రోహిణిలో 415, షాదీపూర్‌లో 359, వివేక్ విహార్‌లో ఏక్యూఐ లెవల్స్ 385గా నమోదయ్యాయి. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో రాజధాని వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శ్వాస తీసుకోవడం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాజధానిలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగా మారుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి దీర్ఘకాలిక పరిష్కారాన్ని చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ‘గత 25 ఏళ్లుగా ఢిల్లీలోనే ఉంటున్నాను. ఇటీవలే కాలంలో రాజధానిలో కాలుష్యం తీవ్రమవుతోంది. ప్రభుత్వం క్రాకర్స్‌పై మాత్రమే ప్రధానంగా దృష్టి పెడుతోంది. అయితే, దీనికి ప్రధాన కారణం సమీప రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడమే’ అని కర్తవ్య పథ్ వద్ద వరుణ్ అనే వ్యక్తి అన్నారు. మరో ఢిల్లీ నివాసి అంకిత్ సచ్‌దేవా మాట్లాడుతూ.. రాజధానిలో సౌకర్యాల కోసం ప్రభుత్వానికి పన్నులు కడుతున్నామన్నారు. అయినప్పటికీ ఈ పరిస్థితి ఉందన్నారు. నగరంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

## మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే

### కేసులకు భయపడొద్దు - వైసీపీ ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం



**అమరావతి, నవంబర్ 12** వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసీపీనే అని మాజీ సీఎం వైఎస్ జగన్ ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. కేసులకు భయపడొద్దని.. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్సీలతో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్ష హోదా కోరుతూ కోర్టులో పిటిషన్ వేశామని జగన్ తెలిపారు. కానీ దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమాధానం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఉన్న ఏకైక ప్రతిపక్షం మనమే.. అయినా ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అన్నారు. మనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సి వస్తుందని.. అధికార పక్షం అంగీకరించడం లేదని తెలిపారు. అసెంబ్లీలో అవకాశం ఇవ్వకుంటే.. మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ అసెంబ్లీకి రాకపోతే అసెంబ్లీ సమావేశాలేమీ ఆగవని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.

## అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్‌ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు.మేం ఢిల్లీకి వస్తే మీకెందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతానన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళుతున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

## తెలంగాణకు వస్తే గొర్రెల వ్యాపారం ఎలా జరుగుతుందో చూడొచ్చు

### 10 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి తీసుకోలేదా..?

### మల్లిఖార్జున ఖర్గేకు కేటీఆర్ చురకలు



**న్యూఢిల్లీ, నవంబర్ 12 :** అణిచివేసేందుకు, ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ప్రధాని మోదీ ఎమ్మెల్యేలను గొర్రెలు కొన్నట్లు కొంటున్నారని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఖర్గే ఒకసారి తెలంగాణ వచ్చి చూస్తే.. ఇక్కడ గొర్రెల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూసి ఆశ్చర్యపోతారని విమర్శించారు. అతి పెద్ద గొర్రెల కొనుగోలుదారుడిని అందించినందుకు కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు అంటూ వ్యంగ్యంగా చెప్పారు.బీఆర్‌ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నారని కేటీఆర్ అన్నారు. వాళ్లలో కొందర్ని కొనుగోలు చేశారని.. మరికొందరిని బెదిరించారని తెలిపారు. కానీ అలా పార్టీ మారిన ఎవరూ కూడా తమ పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. ఆ 10 మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియని దయనీయ పరిస్థితి ఉందని విమర్శించారు. వారిని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నిలబెట్టి దీనిపై అడగాలని ఖర్గేను డిమాండ్ చేశారు. వాళ్లందరూ కూడా కోర్టులకు, తమ పదవి పోతుందేమోనని గజగజ వణికిపోతున్నారని తెలిపారు. సోమవారం నాడు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లిఖార్జున ఖర్గే ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. విపక్షాలను అణిచివేసేందుకు, ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఎమ్మెల్యే గొర్రెలను కొన్నట్లుగా కొంటున్నారని ఆరోపించారు. నలుగురు వ్యక్తులు ( మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ) నలుగురు కలిసి దేశాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. మోదీ అబద్దాల కోరు అని.. తన వాగ్దానాలను ఎప్పుడూ నెరవేర్చలేదని అన్నారు.

## రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి

గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదని ఆయన గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.

ప్రతిపక్షం లేకున్నా..మనం బాధ్యతగా ఉండాల్సిందే

విధమైన నిధుల కేటాయింపులు ఉన్నాయో స్టడీ చేసుకుంటే ఎమ్మెల్యేలకు ఉపయోగ పడుతుంది. పని చేయాలన్న ఆసక్తి మీలో ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో స్వాగతించరని.. గతంలో అదే జరిగిందన్నారు. శాఖల్లో ఏం జరుగుతుందో ఎమ్మెల్యేలకు అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో తెలియదన్నారు. బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చెప్పుకొచ్చారు. బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలని.... వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలన్నారు. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తామన్నారు. ప్రజలు ఎన్నో ఆశలు, నమ్మకం పెట్టుకున్నందున సమస్యలపై సభలో చర్చించాలని తెలిపారు. అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలన్నారు. వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుందన్నారు. టీడీపీ నుంచి 61 మంది, జనసేన నుంచి 15 మంది, బీజేపీ నుంచి నలుగురు, వైసీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారని తెలిపారు. ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లో వచ్చేవని.. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చిందన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ళకు సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తామని.. ఈ పాలసీలు ప్రజా జీవితంలో మార్పులు తెస్తాయని చంద్రబాబు అన్నారు. గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాలకు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించామని గుర్తుచేశారు. మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయన్నారు. గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లమన్నారు. విజన్-2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయలని తెలిపారు. మంచి చర్చ, సమస్యల పరిష్కారానికి శాసనసభ, శాసన మండలి ఇకపై వేదికగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## కులగణనలో....

జమిలి కోసమే మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలను ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. ఆ రెండు రాష్ట్రాల్లో గెలిస్తే జమిలి ఎన్నికల దిశగా వెళ్లాలని మోదీ చూస్తున్నారన్నారు. ఆ ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధమని చెప్పారు. మఖ్దూం భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో కూటమి పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీ చేస్తున్నామని.. ఝార్ఖండ్‌లో ఒంటరిగా బరిలో నిలిచామని నారాయణ తెలిపారు. వైకాపా అధ్యక్షుడు జగన్ (జా ఏజీణజీని) 12 ఏళ్లుగా బెయిల్‌పై ఉన్నారన్నారు. కోర్టులకు కూడా ఆయన వెళ్లడం లేదని ఆక్షేపించారు. మోదీ, అమిత్‌షా సహకారంతోనే జగన్ బయట ఉన్నారని ఆరోపించారు.

## పోలీసుల అదుపులో 52 మంది

### అధికారులను తరిమికొట్టిన రైతులు - విచారిస్తున్న పోలీసులు

**వికారాబాద్, నవంబర్ 12: లగచర్ల** ఘటనలో 52 మందిని అదుపులోకి తీసుకున్నామని జిల్లా ఏస్పీ నారాయణరెడ్డి తెలిపారు. అధికారులపై దాడి ఘటనలో కుట్ర కోణంపై విచారణ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులపై దాడి చేసిన వారిలో సురేష్ కీలకంగా వ్యవహరించారన్నారు. రాజకీయ కోణంలో కూడా విచారణ చేస్తున్నామని, విచారణలో అన్ని తెలుస్తాయన్నారు. కాగా, తమ భూములు గుంజుకునే ప్రయత్నాలపై కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో లగుచర్ల రైతులు తిరగబడ్డారు. ఫార్మా కంపెనీకి భూములు ఇచ్చేది లేదని ఏకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ సహా ఇతర అధికారులపైకి దండెత్తి దొరికినోళ్లను దొరికినట్టు తరిమికొట్టారు. కడా స్పెషల్ ఆఫీసర్, పరిగి డీఎస్పీని చుట్టుముట్టి మరీ చితకబాదారు.

# రాజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి హరీష్ రావు



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ,నవంబర్ 12** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరా జేశ్వర స్వామివారిని మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో వినోద్ రెడ్డి తో పాటు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

అర్చకులు వారిని ఆశీర్వ దించి తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు, టిఆర్ఎస్ నేతలు ఉన్నారు.

# బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలి

**– ప్రభుత్వానికి బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**హైదరాబాద్ : (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**పెండింగులో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు ఆయన హైదరాబాద్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా ఉన్న అన్ని కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థుల కు సంబంధించిన ఫీజులను గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లోనే ఉంచిందని, గత ప్రభుత్వం బీసీ విద్యార్థుల పట్ల బీసీ జాతి పట్ల వివక్షత చూపించిందని కనీసం ఈ ప్రభుత్వమైనా బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు నాలుగు వేల కోట్లు చెల్లించాలని, ప్రభుత్వం తలుచుకుంటే 4వేల కోట్లు పెద్ద లెక్క కాదని, అనేక సంక్షేమ పథకాలకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టే ప్రభుత్వానికి భావి భారత పౌరులైన బీసీ విద్యార్థుల పట్ల వివక్ష ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం, విద్యార్థుల ఫీజు స్కాలర్షిప్ లు ఫీజులు ఎందుకు చెల్లించడం లేదని ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు జారీ చేసి సర్టిఫికెట్లను నిలిపి వేస్తున్నారని వారు కూడా కాలేజీలు నిర్వహించలేక పోవడంతో రాష్ట్రంలో అనేక కాలేజీలు మూతపడ్డాయని కాలేజీ కోర్సులు చదువుకునేవిద్యార్థులకు స్కాలర్షిప్లు కేవలం 5500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని అవి ఏ మూలకు సరిపోవడం లేదని అందువల్ల కనీసం 20 వేలకు స్కాలర్షిప్లు పెంచాలి ఆయన కోరారు.ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి నాయకులుకొమర్రాజు వెంకట్ పృద్వి, హర్ష పాల్గొన్నారు

# గాయపడిన జర్నలిస్ట్ కి ఉచిత వైద్య సేవలు అందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరుంధతి హాస్పటల్ నిన్న గాయపడిన మన జర్నలిస్టు సోదరునికి ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది .స్వయంగా ఎమ్మెల్యే స్పందించి త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. తన సిబ్బందిని అప్రమత్తం చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అదే విధంగా ప్రజలు ఈ వైద్య సేవలను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.నేడు మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా అరుంధతి హాస్పటల్ కి వెళ్లి జర్నలిస్టు సోదరుడు లక్ష్మా రెడ్డి గారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.అదే విధంగా తన ఆసుపత్రి వైద్యుల తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరుంధతి హాస్పటల్ లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సోదరుడు శ్రీ లాక్ష్మ రెడ్డి మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి చిన్నారులకు కుర్చీలు అందజేసిన అయిత పరంజ్యోతి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 12-11-2024,** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి తన చిన్న కుమారుడు కార్తికేయ, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు కుర్చీలు, బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా అయిత పరంజ్యోతి, వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ చిన్నపి ల్లలు వారి ఆనందం చిరునవ్వులే మనకు ఆశీర్వాదాలని,వారికోసం ఎంత చేసిన తక్కువేనని తెలిపారు. వడ్ల నవీన్ కుమార్ అయిత కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రాల చదువుకున్న చిన్నారులకు కుర్చీలు ఇవ్వడం చాలా సంతోషమని అంగన్వాడి టీచర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి ,వడ్ల నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, సంధ్యారాణి, అంగన్వాడి టీచర్లు రేణుక, వాణి,సుగుణ, పద్మ, ఆయాలు, జ్యోతి,సంతోషమ్మ,అమాలి సంఘం అధ్యక్షులు వెంకటేష్, ఎగ్గఢీ శేఖర్,కార్తికేయ, బన్నీ, బంటి, రామలింగం, రఘు రాములు, సిద్ధి రాములు, స్టాలిన్ ( నర్సింలు ) , విష్ణు, సోమరాజు,పండు, వికాస్ చేతన్ , శ్రీలేఖ,ఆయాలు, చిన్నారు తదితరులుపాల్గొన్నారు.

# 108సంస్థ నందు ఉద్యోగ నియామకాలు





**మనప్రజాప్రతినిధి//నల్లగొండ,,** తేది:14-11-2024 రోజు (108) సంస్థ నందు (డ్రైవర్ ), ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను మరియు ఒక జిరాక్స్ సెట్ ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకి హాజరు కాగలరు. అర్హతలు: 10వ తరగతి పాస్ అయి ఉండవలెను.వయస్సు: 25 నుండి 35 సంవత్సరాలు. కలిగియుండవలెను. 10:00నుడి 14:00 ఇంటర్వ్యూ నిర్వహించు ప్రదేశం:108 నల్గొండ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఏ ఇతర సమాచారం కొరకైన ఈ క్రింది నెంబర్ ను సంప్రదించగలరు. ఫోన్ నెంబర్.9154251994 పనిచేయు ప్రదేశం:నల్గొండ జిల్లా లో డిస్టిక్ మేనేజర్ వై మధు గారు

# ఎమ్మెల్యేకు వినతి పత్రం

**– శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలలో సభ్యులుగా అవకాశం కల్పించండి బొడుగు ముని రాజా యాదవ్**





ఓం

శ్రీకాళహస్తి,
తేది: 11.11.2024

మహారాజరాజశ్రీ గౌరవనీయులైన శ్రీకాళహస్తి శాసనసభ్యులు
శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారికి నమస్కరించి వ్రాసుకున్న విన్నపము...

అయ్యా!

నా పేరు బొడుగు మునిరాజ యాదవ్, ఏర్పేడు మండలంకు చెందినవాడను. గత 20 సం॥లుగా తెలుగుదేశం పార్టీలో వున్నాను. గత ఎన్నికలలో కూడా కష్టపడి పనిచేశాను. గతంలో బిసి సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేశాను. అనేక బిసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాను. నేను బాల్యం నుంచి శివయ్య భక్తుడను.

శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలిలో సభ్యునిగా అవకాశం కల్పించండి. నిస్వార్థంగా భగవంతునికి సేవ చేసుకుంటాను. దయతో నాకు ఒక్క అవకాశం కల్పించవలసినదిగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు
మీ విధేయుడు
B Muni Raja
(బొడుగు మునిరాజ యాదవ్)
సెల్ : 9704698889

**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం..** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ పాలకమండలిలో సభ్యులుగా అవకాశం కల్పించాలని బొడుగు ముని రాజా యాదవ్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు అమరావతిలో ఎమ్మెల్యే నీ కలిసి సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు పేరం ధనుంజయలు నాయుడు, కందాటి శివ శంకర్ రెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, పాపిరెడ్డి, కన్నలి మోహన్ రెడ్డి, కేశినేని సుబ్రమణ్యం, దేవి నాయుడు, వేమల జగదీష్నాయుడు, ఎస్ ఉమాపతి యాదవ్ ఉన్నారు.

# విద్యుత్ సరఫరా అంతరాయం




**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్...** దుద్దెడ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని కొండపాక ఏఈ సత్యం ఒక ప్రకటన లో తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని విద్యుత్ లైన్మెన్ మల్లేశం,సబ్ స్టేషన్ ఆపరేటర్ రమేష్ సహకరించాలని కోరారు.

# బంగారు పతకం

**– రాష్ట్ర స్థాయి లో జరిగినటువంటి రెస్లింగ్ 53 కేజీ ల విభాగంలో**

**–బంగారు పతకం సాధించిన డాక్టర్ కె.ఆర్.సి డిగ్రీ కళాశాల విద్యార్థిని**






A.P. AMATEUR WRESTLING ASSOCIATION
A.P. STATE SENIOR MEN & WOMEN
INTER DISTRICT WRESTLING CHAMPIONSHIP-2024
Venue : GOVT. DEGREE COLLEGE, KALYANDURGAM
Organised by : Anantapur District Amateur Wrestling Association
Affiliated to : Wrestling Federation of India, SAAP & APOA

S.No. 005/ 2024 MERIT CERTIFICATE

This is to Certify that Mrs./Ms. K.N. Harshitha
S/o., D/o. K.S. Nagalingam Date of Birth 04-08-2004 of Tirupati District
Participated in the A.P. State Senior Men & Women Inter District Wrestling Championship - 2024 held at KALYANDURGAM, A.P. 9th & 10th November 2024 as a Wrestler Secured Gold / Silver / Bronze Medal, Style : Free Style / Greco roman Style Wight Category 53 Kg.

V. Venkataramana, General Secretary, A.P. Amateur Wrestling Assn.
M.V. Manickyalu, President, A.P. Amateur Wrestling Assn.

**మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం..**

రేణిగుంట పట్టణంలోని డాక్టర్ కే. ఆర్.సి విద్యాసంస్థల్లో చదువుతున్న బీకాం డిగ్రీ విద్యార్థిని, రేణిగుంట కు చెందిన కే.ఎన్ హర్షిత కురాష్ట్ర స్థాయి లో జరిగినటువంటి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ డిస్టిక్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ , అనంతపూర్ లో నిర్వహించిన సీనియర్ ఉమెన్ 53కేజీస్ విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో బంగారు పథకం సాదించాంది . జాతీయ స్థాయిలోను బంగారు పతకం సాధించాలని కోరుకుంటున్నాము అని కళాశాల యాజమాన్యం తెలిపారు పథకం సాధించిన శుభ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి ముని రెడ్డీ ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి మరియు విద్యార్థిని,తల్లిదండ్రులు శుభాభినందనలు తెలియజేశారు.

# ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలు

**పాల్గొన్న కాంగ్రెస్ సినియర్ నాయకులు**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 12-11-2024,**

మెదక్ జిల్లా చేగుంట మండల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, మండల వివిధ సంఘాల అధ్యక్షులు, నాయకులు . తదితరులు పాల్గొన్నారూ


# కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య చేగుంటలో రెవెన్యూ ఉద్యోగుల నిరసన



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, నవంబర్ 12:** వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఆర్డీవోపై దాడిని నిరసిస్తూ రాష్ట్ర రెవిన్యూ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు చేగుంట మండల కార్యాలయంలో నిరసన తెలిపారు. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన రెవిన్యూ ఉద్యోగులు అధికారులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులపై దాడి వెనుక రాజకీయ కుట్ర ఉందని దీనిపై సమగ్ర విచారణ జరిపి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి ఉద్యోగులకు కల్పించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సి.నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, (జిల్లా రీజినల్ సెక్రటరీ ) కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేకు సహకరించండి

**వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్...**అంకిరెడ్డిపల్లి గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శివాజీ నగర్ కాలనీలో జరుగుతున్నటువంటి సర్వే కార్యక్రమానికి కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్ పాల్గొని.మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దు తప్పుడు ప్రచారంలను నమ్మవద్దు ఎన్యూరేమటర్ల తో కలిసి సమగ్ర ఇంటింటి సర్వే కు ప్రజలందరూ సహకరించాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటిని సర్వే ప్రజలు విజయవంతం చేయాలన్నారు, సర్వే వివరాలకు వచ్చే ఏమిమారేటర్లకు ప్రజలు ఇంటి వద్ద ఉండి పూర్తి వివరాలు సహకరించాలని కోరారు, సీఎం రేవంత్ రెడ్డి ప్రతి సమాన న్యాయం జరిగేలా చేపట్టిన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా ప్రజలు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ కరిడపల్లి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి, దృక్కుణాల కిషన్, వార్డులో ఉన్నటువంటి సభ్యులు పాల్గొన్నారు.

## ఓటరు చైతన్యంతోనే

# దేశం చైతన్యం

**ఓటు నమోదులో అక్షరాస్యులు నిర్లిప్తత వీడాలి**

**-విద్యార్థులు అంబాసిడర్లుగా వ్యవహరించాలి.**

**-ఓటరు చైతన్యంతోనే దేశం చైతన్యం (సిద్దిపేట):ఓటు హక్కు పొందేందుకు ధనిక పేద తేడాలు లేవని 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయోధ్య రెడ్డి అన్నారు.**







**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వీప్ లో భాగంగా మంగళవారం ఓటర్ నమోదు పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. వయోజనులంతా తమ ఓటును నమోదు చేసుకొని వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు తమ ఓటు హక్కును చక్కగా వినియోగించుకుంటుంటే ఉన్నత విద్యావంతులు, ఉన్నత ఉద్యోగులు,



అక్షరాస్యులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు కేవలం 40 శాతం మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకున్న పట్టభద్రులే ఇందుకు చక్కని ఉదాహరణగా చెప్పారు. ప్రస్తుతం చదువుకున్న వారినే చైతన్యం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఒక సంవత్సరం ముందుగానే ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గోపాల సుదర్శనం మాట్లాడుతూ ఓటరు చైతన్యం అయితే సమాజం, దేశం చైతన్యం అవుతుందన్నారు. గుణాత్మకమైన మార్పు కోసం విద్యార్థులు, విద్యాసంస్థలు ఎన్జీవోలు, ప్రతి ఒక్కరు ఓటరు చైతన్యంలో భాగం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఓటు నమోదు ప్రక్రియకు విద్యార్థులు అంబాసిడర్లుగా వ్యవహరించాలని సూచించారు. కళాశాలలో 113 మంది విద్యార్థులు ఓటరు నమోదు చేసుకునేందుకు అర్హత కలిగి ఉన్నారని, ఉపాధ్యాయులు చొరవ తీసుకొని వారిని ఓటర్లు గా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీనియర్ అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, పౌరశాస్త్ర ఆధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నగేష్, లు ఓటర్ నమోదు ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ కనుక చంద్రం, అధ్యాపకులు అశోక్, రఘురాజ్, రాజ్యలక్ష్మి, కౌసర్, వెంకటరమణ, ఫాతిమా, నవనీత, కొమురయ్య, ఖుర్షిదా తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతి ఎంపీ చొరవ

**– విద్యార్థుల సమస్యకు పరిష్కారం**



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా...**తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి చొరవతో ఇరకం విద్యార్థుల సమస్యకు పరిష్కారం లభించింది. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని తడ మండలం ఇరకం దీవి నుంచి నిత్యం విద్యార్థులు మర పడవల ద్వారా బీవీపాలెం పాఠశాలకు 40 మంది తెలుగు విద్యార్థులు, అలాగే సున్నాంబుకులం పాఠశాలకు 100 మంది తమిళ విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. గమ్యం చేరడానికి సుమారు గంటపాటు ప్రయాణం చేయాల్సి వుంటుంది.
అయితే విద్యార్థులు ప్రయాణించే బోట్లు పాతబడ్డాయి. దీంతో ఆ ఇంజన్లు ప్రయాణం మధ్యలో మొరాయిస్తుండడంతో విద్యార్థులతో పాటు వాళ్ల తల్లిదండ్రుల్లో భయాందోళనలు నెలకున్నాయి. ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి, సమస్యను తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ వెంటనే సానుకూలంగా స్పందించి, రెండు బోట్లకు కొత్త ఇంజన్లు కొనుగోలుకు నిధులు మంజూరు చేశారు.మరబోట్లకు కొత్త ఇంజన్లు అమర్చడంతో విద్యార్థులు ధైర్యంగా ప్రయాణిస్తున్నారు. సమస్యపై వెంటనే స్పందించిన తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి , కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌లకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ధన్యవాదాలు చెప్పారు.

# గర్భిణీలు డాక్టర్ల సూచనలు సలహాలు తప్పక పాటించాలి




**మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక శాలిగౌరారం నవంబర్ 5:** గర్భిణీలు పుష్టికరమైన ఆహారం తీసుకొని డాక్టర్ల సూచనలు, సలహాలు తప్పక పాటించి ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి వేంకటేష్ అన్నారు.శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ గర్భిణీలు నెల నెలా వైద్య పరీక్షలు చేయించుకొవాలని చెప్పారు ఈ కార్యక్రమం లో పౌష్టికాహర దాతలు లయన్స్ క్లబ్ మెంబరు, పురోహితులు రామడుగు వెంకట్రామ శర్మ–హైమావతి దంపతులు పిహెచ్ ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్లు దయామణి,మరియా,లయన్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ,కోశాధికారి వడ్లకొండ బిక్షం,ప్రతినిధులు దునక వెంకన్న,దామెర్ల శ్రీనివాస్,నిమ్మల వీరస్వామి, గండూరి విజయ, హెల్త్ అసిస్టెంట్లు,ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో ఏర్పేడు మండల విద్యార్థి ప్రతిభ...

**–మునగల పాలెంగుండ్రాజు మోహిత్....**



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు,** క్రీడా పోటీల్లో ఏర్పేడు మండలం మునగలపాలెం విద్యార్థి ప్రతిభ
రాజమండ్రి నందు జరిగిన అండర్– 17 బాల్ బాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పదవ తరగతి చదువుతున్న రాజులకండ్రిగ గ్రామానికి చెందిన గుండ్రాజు.మోహిత్ కుమార్ ఎంపిక అవ్వడం జరిగింది. మడిబాక గ్రామపంచాయతీ సర్పంచ్ కడివెల్ల చంగల్ రాజు, మడిబాక గ్రామ పంచాయతీ క్లస్టర్ గుండ్రాజు మురళి రాజు, ఎక్స్ ఏర్పేడు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాయపనేని మల్లికార్జున్ నాయుడు, రాయపనేని సుధాకర్ నాయుడు రాజుల కండ్రిగ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రత్నకుమార్, మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న తెలుగు పండిత్ ఉపాధ్యాయుడు కడివెల్ల మల్లికార్జున రాజు,వార్డ్ మెంబర్ మధుసూదన్ రాజు, సుధాకర్ రాజు, విక్రమ రాజు, జగదాబి మునిశేఖర్ రాజు, కడివెల్ల జనార్ధన్ రాజు,రమణ రాజు, రాజేంద్ర రాజు, కడివెళ్ల మునికృష్ణ మరాజు, కడివెల్ల పట్టాభిరాజు, కడివెల్ల ఈశ్వర్ రాజు, దక్షిరాజు భరత్ రాజు, కడివెల్ల చందు,గెంజి రవి యాదవ్ అభినందించారు. సర్పంచ్ మాట్లాడుతూ గుండ్రాజు మోహిత్ కుమార్ రాష్ట్రస్థాయి క్రీడలల్లో కూడా రాణించాలని ఆశీర్వదించారు.

# సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

**–జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝ –సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఆకస్మిక తనిఖీ**



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల, తేదీ,12, నవంబర్** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నిబద్ధత, అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతుండగా, మంగళవారం కలెక్టర్ 17వార్డ్, 28వ వార్డ్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో భాగంగా తీసుకుంటున్న సమాచారాన్ని అడిగి తెలుసుకు న్నారు. సమాచారం ఇవ్వడానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పలు గృహాల వాసులను వివరాలు అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో తు.చ. తప్పక ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలన్నారు.సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాల వివరాలు సేకరణ సమగ్రంగా సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సర్వేను అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ప్రజలు సమాచారాన్ని అందించి సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. తనిఖీలో ఎన్యూమరేటర్లును, సూపర్వైజర్లు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫారాల నమోదును పరిశీలించారు. కోడ్‌లు స్పష్టంగా రాశారా, ఫార్మాట్‌లో ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా వ్రాయాలని దిశానిర్దేశం చేశారు ఈ పర్యటనలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు

# అధికారులపై దాడి కేసు.. వెలుగులోకి సంచలన విషయాలు.. బీఆర్ఎస్‌పై అనుమానాలు!



**హైదరాబాద్ :**వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ దాడి కేసులో ప్రధాన నిందితుడిగా అనుమానిస్తున్న సురేష్ కాల్ డేటాను పోలీసులు పరిశీలించారు. దాడి జరగక ముందు.. జరిగిన తర్వాత.. మొత్తం 42సార్లు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడినట్లు గుర్తించారు.ఇటు అధికారులపై దాడి ఘటనను పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకుంది. అధికారులపై దాడి చేసిన వారితో పాటు.. గ్రామస్తులపై నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో.. లా అండ్ ఆర్డర్ సమీక్షకు వికారాబాద్ వెళ్లాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఏడీజీ మహేష్ భగవత్ వికారాబాద్‌కు వెళ్లనున్నారు. దాడి ఘటనపై మహేష్ భగవత్ నివేదిక ఇవ్వనున్నారు.ఈ ఘటనపై బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పందించారు. 'వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో ఫార్మాసిటీ కోసం భూములు సేకరించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దీనిని అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మా భూములు గుంజుకోకండి, మా ఉపాధి మీద దెబ్బకొట్టకండి అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వినకుండా.. ఫార్మా కంపెనీలకు రైతుల భూములను అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు' అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.
'దీనిని వ్యతిరేకిస్తూ ధర్నాలు చేశారు, నిరసనలు తెలిపారు, గ్రామ సభలను బహిష్కరించారు. స్వయంగా ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో ధర్నాలు కూడా నిర్వహించారు. అయినప్పటికీ వారి మాట పెడచెవిన పెట్టి ప్రభుత్వం భూసేకరణ కోసం సమావేశం ఏర్పాటు చేసింది. రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని అడ్డం పెట్టుకొని కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులు గ్రామాలలో మోహరించి అరెస్టు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది' అని ఈటల స్పష్టం చేశారు.
'అక్రమ కేసులు పెడితే మంచిది కాదని హెచ్చరిస్తున్నాము. భూ సేకరణ రైతుల ఇష్ట ప్రకారం చేయాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం మీకు ఇవ్వలేదు. గతంలో ముచ్చర్లలో ఫార్మసిటీ కోసం 8 లక్షలకు భూములు సేకరించి కోటి రెండు కోట్లకు ఫార్మా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేసిననాడు ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. బీజేపీగా మేము కూడా వ్యవహరించే వ్యతిరేకించాము. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారు' అని ఈటల ఆరోపించారు.
'ప్రభుత్వపరమైన భూములు ఇవ్వండి. కానీ ప్రైవేటు వ్యక్తుల భూములు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తున్నాను. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఉద్యోగ కల్పన చేస్తామని చెప్తున్నారు. కానీ ఇప్పటివరకు భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదు. ఫార్మా కంపెనీలకు అవసరమైతే వారే భూసేకరణ చేసుకుంటారు ప్రభుత్వం మధ్యలో బ్రోకర్ లాగా వ్యవహరించాల్సిన అవసరం లేదు' అని ఈటల ఫైర్ అయ్యారు.'నీకు ఓట్లు వేసింది బ్రోకర్ గిరి చేయడానికి, మధ్యవర్తిత్వం చేయడానికి కాదు. పేదల భూములు గుంజుకొని పెద్దలకు కట్టబెట్టి ఆ భూములతో డబ్బులు సంపాదించే హక్కు ఎవరికీ లేదు. ఫార్మాసిటీ పేరిట అక్కడి ప్రాంత ప్రజానికంపై ప్రభుత్వం చేస్తున్న దుచ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం. వారి మీద కేసులు పెడితే యావత్ తెలంగాణ సమాజం తిరుగుబాటు చేస్తుందని హెచ్చరిస్తున్నాం. ప్రజలు కూడా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుదాం. మేమంతా మీకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నాము' అని ఈటల స్పష్టం చేశారు.

# రైతులకు సౌకర్యాలు కల్పించాలి

**– ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతు లకు సౌకర్యాలు కల్పించాలి : సిపిఐ (ఎమ్ ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు**



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 12.** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం లో రైతులకు వరి ధాన్యం కింటాకు 500 బోనస్ లు ఇస్తామని వాగ్దానం చేశారని కానీ ఆచరణలో మాత్రం అమలు కావటం లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.మంగళవారం సత్తుపల్లి మండలం కాకరపల్లి సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు సరిగా లేకపోవడంతో రైతుల ప్రవేట్ వ్యాపారస్తులకు అయిన కాడికి తగనముకుంటున్నారు రైతుల పండించిన పంట క్వింటాకు 2000 రూపాయలు రావడం లేదు. రైతుల ఒత్తిడి మేరకు ఎట్టకేలకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవడం జరిగిందని యాడ్ లో కనీసం రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదని వర్షం వస్తే ధాన్యంపై కప్పడానికి టార్ప్ లీన్ ఇవ్వటం లేదని రైతుల ప్రైవేటుగా తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉన్నదని వారు అన్నారు యార్డులో పనిచేస్తున్న హమాలీల చార్జీలు కూడా రైతుల దగ్గర వసూలు చేస్తున్నారని, తేమ పేరుతో సరిగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని తారం పేరుతో చక్వింటాకు 2కేజీ లు ధాన్యం తీస్తున్నారని, ఈ ప్రయాసలన్నీ పడలేక ప్రభుత్వంపై నమ్మకం లేక ప్రవేట్ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారని హమాలీ కార్మికులు కు బయట రేట్ల కంటే తక్కువగా చెల్లిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతు ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ధాన్యం కప్పటానికి పట్టాలు ప్రభుత్వం ఇవ్వాలని, యాడ్ లో పనిచేస్తున్న హమాలీల కూలీనీ రైతుల దగ్గర నుండి కాకుండా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్, కాకర్ల పల్లి గ్రామ కమిటీ నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు, కృష్ణ, ప్రగతిశీ ల హమాలీ కార్మిక సంఘం నాయకులు వాసం శ్రీనివాస్, బట్ట వెంకన్న, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## అమ్మ, నాన్న నన్ను క్షమించండి.. కంటతడి పెట్టిస్తున్న విద్యార్థిని స్వాతి సూసైడ్ లెటర్

**హైదరాబాద్ :**బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని సూసైడ్ చేసుకుంది. ఆత్మహత్యకు ముందు విద్యార్థిని స్వాతి ఆరు పేజీల సూసైడ్ నోట్ రాసింది. అమ్మ, నాన్న క్షమించండి అంటూ లెటర్ రాసింది. విద్యార్థిని స్వాతి రాసిన లేఖ కంట తడి పెట్టిస్తోంది. స్వాతి మృతికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.స్వాతి లేఖ సారాంశాం ఇది..'అమ్మ, నాన్న నన్ను క్షమించండి. మిమ్మల్ని వదిలి వెళ్తున్నందుకు బాధగా ఉంది. సూసైడ్ చేసుకోవాలంటే భయంగా ఉంది. గత నెల 4న నన్ను వేధిస్తున్నారని ఫిర్యాదు చేశా. సీనియర్ విద్యార్థిని భాయ్‌ఫ్రెండ్ ఫోన్ చేసి.. బూతులు తిడుతున్నాడని అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ.. ఫిర్యాదును ట్రిపుల్ ఐటీ అధికారులు పట్టించుకోలేదు. అందుకే సూసైడ్ చేసుకుంటున్నా. నన్ను క్షమించండి' అంటూ స్వాతి లేఖ రాసింది.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన స్వాతిప్రియ(17) బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ రెండో సంవత్సరం చదువుతోంది.



సోమవారం ఉదయం తోటి విద్యార్థులు టిఫిన్ చేయడానికి మెస్‌కు వెళ్లగా.. స్వాతిప్రియ మాత్రమే గదిలో ఒంటరిగా ఉంది. తోటి విద్యార్థులు లేని సమయంలో.. ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.ఆత్మహత్యకు ముందు స్వాతి తన తోటి విద్యార్థినికి మెసేజ్ చేసింది. కంగారుపడ్డ ఆ విద్యార్థిని వేగంగా వచ్చింది. అప్పటికే స్వాతి ఫ్యానుకు వేళాడుతూ కనిపించింది. అయితే.. కొన ఊపిరితో ఉన్న స్వాతిని ఆసుపత్రికి తీసుకెళ్లలేదు. వెంటనే ఆస్పత్రికి తరలించి ఉంటే స్వాతిని కాపాడేవారిమని తోటి విద్యార్థినులు చెబుతున్నారు.స్వాతి తన స్నేహితురాలి ప్రేమ విషయంలో జోక్యం చేసుకోవడం వల్లే సీనియర్ విద్యార్థి వేధింపులు మొదలైనట్టు ప్రచారం జరుగుతోంది. విద్యార్థిని ఆత్మహత్య విషయం తెలుసుకున్న ఏబీవీపీ కార్యకర్తలు క్యాంపస్ ముట్టడికి ప్రయత్నించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఎంట్రీ ఇచ్చి.. ఆందోళన చేస్తున్న వారిని చెదరగొట్టారు.బాసర ట్రిపుల్ ఐటీలో వరుస ఆత్మహత్యలు సంచలనంగా మారాయి. పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఈ విశ్వవిద్యాలయం ఎన్నో కుటుంబాల్లో తీవ్ర శోకాన్ని మిగిలిస్తోంది. మరోవైపు యూనివర్సిటీ లోపాలు విద్యార్థులకు శాపాలుగా మారాయి. వారి ప్రాణాలను తీస్తున్నాయి. సమస్యలతో విద్యార్థులు చదువు సాగించలేక ఒత్తిడికి గురై తనువు చాలిస్తున్నారు. రెండేళ్లలో 9 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## సీఎం రేవంత్ నియోజకవర్గం కొడంగల్‌లో అధికారులపై దాడి.. 10 ముఖ్యమైన అంశాలు

**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన అధికారులపై దాడి ఘటన.. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. భూ సేకరణ కోసం గ్రామసభకు వెళ్లిన కలెక్టర్, ఇతర అధికారులపై ఎటాక్ జరిగింది. దీన్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అటు సీఎం రేవంత్ ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనకు సంబంధించిన 10 ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.1.రాష్ట్ర ప్రభుత్వం ఆర్నెల్ల కిందట దుద్యాల మండల పరిధిలో ఔషధ పరిశ్రమల స్థాపనకు శ్రీకారం చుట్టింది. రెవెన్యూ అధికారుల సర్వేలో మొత్తం 1,314.21 ఎకరాల భూమి అవసరమవుతుందని అంచనా వేశారు.2.హకీంపేట గ్రామంలో పట్టా భూములు 366.34 ఎకరాలు, పోలెపల్లిలో 130.21, లగచర్లలో 156.05 ఎకరాలు కలిపి మొత్తం 676.25 ఎకరాలు సేకరించాలని అధికారులు నిర్ణయించారు. మిగతా 637.36 ఎకరాలు ఎసైన్డ్ భూములుగా గుర్తించారు.3..గతనెల 25న ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి వచ్చిన కాంగ్రెస్ నేత అవుటి శేఖర్‌పై రోటిబండ తండావాసులు దాడి చేశారు. పోలీసులు ఆయన్ను తప్పించారు.4తాజాగా .ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ కోసం వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు.. ఈ గ్రామసభ రణరంగాన్ని తలపించింది. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిపై కర్రలు, రాళ్లతో దాడి చేశారు.

## వివో నుంచి మరో బడ్జెట్ స్మార్ట్ ఫోన్ వివో వై18టీ..

**హైదరాబాద్ :**ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వై18టీ ఫోన్ భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రెండు రంగుల ఆప్షన్లలో లభిస్తున్న వివో వై18టీ ఫోన్ 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతోపాటు డ్యుయల్ రేర్ కెమెరా కలిగి ఉంటుంది. ఈ ఫోన్ యూనీసోక్ టీ612 చిప్ సెట్, 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ కలిగి ఉంటుంది. 15వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.వివో వై18టీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,499 పలుకుతుంది. జెమ్ గ్రీన్, స్పేస్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ప్రస్తుతం వివో ఇండియా ఈ–స్టోర్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. వివో వై18టీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుంది. 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 269 పీపీఐ పిక్సెల్ డెన్సిటీతోపాటు 6.56 అంగుళాల హెచ్డీం (720ఐ1612 పిక్సెల్స్) ఎల్సీడీ డిస్ ప్లే కలిగి ఉంటది. 840 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది.